పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

- కలెక్టరేట్ ముట్టడి చేపట్టిన కార్మికులు
- మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 28 : పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ పిలు పుమేరకు కలెక్టరేట్‌ను శనివారం ముట్టడించారు. ఈ సందర్భంగా ధర్నా నిర్వ హించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులకు వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు హామీ లు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా వారి సమస్యలను ఏ మాత్రం పట్టించుకోకపోవడం ప్రభుత్వ మొండి వైఖరికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో 12,790 మంది గ్రామ పంచాయతీల్లో సుమారు 60వేల మంది కార్మికులు వీధిలైట్లు, డంపింగ్‌యార్డు, హరిత హారం, పల్లెప్రగతి వనాలు, వైకుం ఠధామాలు, డ్రైవర్లు, ఆఫీస్ నిర్వహణ తదితర పనుల్లో వివిధ కేటగిరి వారీగా పనులు చేస్తున్నారని, ఇందులో పేద మధ్య తరగతి, దళిత, మైనారిటీ కులాలకు చెందిన వారు ఎక్కువ సంఖ్యలో పనిచేస్తున్నారన్నారు. మల్టీ పర్పస్ విధానంతో కార్మికులు నష్ట పోతారని, వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తది అనుకుంటే హామీలు నెరవేర్చక పోగా మరిన్ని సమస్యలను సృష్టిస్తుందని, వేతనాలు పెంచకుండా ఆర్థిక ఇబ్బం దులకు గురిచేస్తుందన్నారు. కార్మికులకు వేతనాలు పెంచే విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమ వుతుందని, వెంటనే ఇచ్చినమాట ప్రకారం వేతనాలు పెంచాలని, కార్మికు ల సమస్యలను పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తూ నినదించారు. రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి 500 మందికి జనాభాకు ఒక కార్మికుడు చొప్పు న 36,500 మందిని ఖరారు చేసి ఆన్‌లైన్‌లో పేర్లను పొందుపర్చారన్నారు. కానీ గడిచినా 15 ఏండ్లలో పంచాయతీలు విస్తీర్ణంతో పాటు గ్రామాల్లో పారి శుధ్య అవసరాలు పెరగడంతో సుమారు 13,500 మందిని అదనంగా తీసుకొని వారితో అదనపు పని చేయిస్తున్నారని మండిప డ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 60వేల మంది కార్మికులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వేతనా లు పెంచిఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సమన్వయ కార్యదర్శి రామయ్య, కోశాధికారి అశోక్, రైతు సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్య క్షుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు రాములు, బాలస్వామి, కృష్ణయ్య, వెంకటయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఆర్థికసాయం అందజేస్తున్న మాజీఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, డిసెంబర్ 28 : మండలంలోని మార్చాలకు చెందిన వెంకటయ్య కుటుంబాన్ని శనివారం మాజీఎమ్మెల్యే జైపా ల్ యాదవ్ పరామర్శించారు. వెంకటయ్య రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన తెలుసుకున్న మాజీఎ మ్మెల్యే బాధిత కుటుంబాన్ని కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానలో ఓదార్చి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా కల్వకుర్తికి చెందిన షంషీర్ ఖాన్ కుటుంబాన్ని వారు పరామర్శించారు. షంషీర్‌ఖాన్ భార్య చనిపోవడంతో బాధిత కుటుంబాన్ని కలిశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్, కార్మికసంఘం నాయకుడు సూర్యప్రకాశ్‌రావు, వైస్‌ఎంపీపీ గోవర్ధన్, మాజీ ఏఎంసీ చైర్మన్ బాలయ్య, బీఆర్ఎస్ నాయకులు మనో హర్‌రెడ్డి, చిన్న, లింగమయ్య, కిషోర్, విజ య్, సురేశ్, రమేశ్, గణేశ్, కృష్ణ, హుస్సేన్ పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..?

విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్

అచ్చం పేట టౌన్, డిసెంబర్ 28 : విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా, విద్యాశాఖ మంత్రి లేకుండా ఏడాదిగా పాలనా గడిపారని ఏఐఎ స్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్ అన్నారు. శనివారం నియో జకవర్గంలోని పల్కపల్లిలో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గురుకుల, సంక్షేమ హాస్టళ్లు, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్‌పాయిజన్‌తో అస్వస్థతకు గురవుతున్నారన్నారు. వరుస ఘటనలపై సీఎం బాధ్యత వహించాలని, ప్రభుత్వం తన మొండివైఖరిని మార్చుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం ఒక పప్పు మాత్రమే వడ్డిస్తున్నారని విద్యార్థులు చెప్పడంతో అక్కడ ఉన్న ప్రిన్సిపాల్‌తో మాట్లాడారు. హాస్టల్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లాలని కోరారు. పాఠశాలలో 70 నుంచి 80మంది చదువుతున్నారని ఇటీవల మెస్ చార్జీలు పెంచడం పూర్తి వైఫల్యం చెందిందన్నారు. వారంలో ఒక సారి చికెన్ వడ్డించాలని, నాణ్యమైన భోజనం అందించాలని, వారానికి మూడు సార్లు గుడ్డు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో చందు, సందీప్, శివ పాల్గొన్నారు.

ఆవు దూడపై చిరుత దాడి

చిరుతదాడిలో మృతి చెందిన ఆవు దూడ

దోమలపెంట, డిసెంబర్ 28 : మండలంలోని వటువర్లపల్లిలో రైతు లక్ష్మీదేవికి చెందిన ఆవు దూడను చిరుత శనివారం గ్రామసమీపంలో ఉన్న అడవిలోకి తీసుకెళ్లి చంపింది. ఫారెస్ట్‌బీట్ ఆఫీసర్ శిల్ప ఘటనా స్థలానికి చేరుకొని పరి శీలించారు. అనంతరం పంచనామ చేసి చిరుతే దాడి చేసినట్లు నిర్ధారించారు. ఆవుదూడ విలువ సుమారు రూ.25వేల ఉంటుందని బాధితురాలు తెలిపింది. ఈ సందర్భంగా నష్టపరి హారంపై అధికారులకు నివేదిక పంపిస్తామని బీట్ ఆఫీసర్ తెలిపారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థి ఎంపిక

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

బిజినేపల్లి, డిసెంబర్ 28 : ఈనెల 17న జిల్లా స్థాయిలో జరిగిన ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబరిచి బిజినేపల్లి చెందిన సునీల్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపి కైనట్లు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం మాలతి తెలిపారు. ఈనెలా 30 నుంచి వచ్చేనెలా 2వతేదీ వరకు వరంగల్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లోపా ల్గొనటుందని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంపై ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ నిరంజన్,ఉపా ధ్యాయులు ఉన్నారు.

అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నాగర్‌క ర్నూల్ రూరల్, డిసెంబర్ 28 : అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ శనివారం మండలంలోని బొందలపల్లిలో పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల నాయకులు సురేశ్ మాట్లాడుతూ.. ఇండ్ల నిర్మాణానికి గ్రామాల్లో అధికారులు యాప్ ద్వారా అర్హులైన వారి ఇండ్లను నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సుభాష్, భాస్కర్, శివ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

గొరిటలకు చేరిన పాదయాత్ర

తిమ్మాజిపేట, డిసెంబర్ 28 : బాపూబాటలో సత్యశోధన పాదయాత్ర శనివారం మండలంలోని గొరిటకు చేరుకున్నది. విశ్రాంత డీఈవో విజయ్‌కుమార్ చేపడుతున్న ఈ పాద యాత్ర అలం పూర్‌లో రెండునెలల క్రితం ప్రారంభమై వంద రోజుల పాటు వంద కిలోమీటర్ల దూరం సాగి, ఉమామ హేశ్వరంలో ముగుస్తున్నది. శనివారం రాత్రి గొరిట, ఆదివారం తిమ్మాజిపేటకు పాదయాత్ర చేరుకుంటుందని నిర్వాహకులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **MOHAMMAD ABDULNABI** S/o **MOHAMMAD ABDUL HAQUE**, R/o: 2-98, Kummari veedhi, Old Bazar, Wanaparthy, Wanaparthy Dist.T.G - 509103, here by state that my name was recorded in my **Passport bearing No.L5369705** is **MOHAMMED ABDUL NABI.** My actual and correct name is **MOHAMMAD ABDUL NABI.**
NT-MBNR

WANTED

★ **ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను,** పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఏడాదిలోపు వడ్డీ చెల్లిస్తేనే ప్రయోజనం

అమ్రాబాద్, డిసెంబర్ 28 : బ్యాంకుల్లో పంటరుణాలు తీసుకున్న రైతులు ఏడాదిలోపు రెన్యువల్ చేసుకొని వడ్డీ చెల్లిస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయని ఎస్బీ బ్యాంకు మేనేజర్ రాజ్‌కుమార్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని చైతన్య రైతుమిత్ర సంఘం ఆధ్వర్యంలో వివిధ గ్రామాల రైతులకు పంటరుణం రెన్యువల్‌పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా బ్యాంకుల్లో తీసుకునే రుణాలను సకాలంలో చెల్లిస్తే 7 శాతం వడ్డీ వస్తుందని ఆలస్యం జరిగితే వడ్డీ 12శాతం పడు తుందన్నారు. అదే విధంగా ఎస్బీఐ ద్వారా 0-17 ఏండ్ల లోపు చిన్నపిల్లలకు పాలసీలను తీసుకొచ్చారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది రమేశ్, చైతన్య రైతుమిత్రసంఘ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కేజీబీవీలో గెస్ట్ ఫ్యాకల్టీలకు ఆహ్వానం

చారకొండ, డిసెంబర్ 28 : మండల కేంద్రంలో కస్తూర్బాగాంధీ విద్యాలయంలో పీజీసీఆర్టీ జీవశాస్త్రం, సీఆర్టీ గణితం సబ్జెక్టులకు గెస్ట్ ఫ్యాక ల్టీగా బోధించేందుకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈవో ఝాన్సీరాణి శనివారం పేర్కొన్నారు. ఆసక్తిగల మహిళా అభ్యర్థులు ఈనెలా 30సాయంత్రం 5గంటల వరకు చారకొండ కేజీబీవీలో తమ విద్యాఅర్హత సర్టిఫికెట్లు జతచేసి దర ఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

బల్మూరు, డిసెంబర్ 28 : బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యదర్శి నిరంజన్ అన్నారు. శనివారం మండలంలోని జీనుకుంటలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో గ్రామంలో అవగాహన సదస్సును నిర్వహించారు. గ్రామాల్లో బాల్యవివాహాలను అరిక ట్టాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. వివిధ అంశాలపై సంస్థ వారు సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు అనిత, శ్రీనివాస్, శంకరయ్య, వెంకటయ్య, రేణుక తదితరులు ఉన్నారు.

మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ, డిసెంబర్ 28 : మాజీప్ర ధాని మన్మో హన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివా స్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందన్నారు.

చారకొండలో..

చారకొండ, డిసెంబర్ 28 : మన్మోహన్ సింగ్‌మృతికి జూపల్లిలో మార్కెట్ డైరెక్టర్ ముస్త ఫా ముజ్జు ఆధ్వర్యంలో గ్రామస్తులు సంతాపం తెలిపారు. ఆయన చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిరాజ్, మల్లికార్జున్, కలీలొద్దీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘన సన్మానం

లింగాల, డిసెంబర్ 28 : స్థానిక ఏకలవ్య చౌరస్తాలో శనివారం ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రాజుకు ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, వెంకటయ్య, మార్కెట్‌డైరెక్టర్ ముక్తార్, మాజీ వైస్ ఎంపీపీ నారాయ ణగౌడ్, భగవాన్ పాల్గొన్నారు.

బస్సుసౌకర్యం కల్పించాలి

బల్మూరు, డిసెంబర్ 28 : మండలంలోని కొండారెడ్డిపల్లి నుంచి హైదరాబా ద్‌కు బస్సుసౌకర్యం కల్పించాలని గ్రామస్తులు రాధాకృష్ణ, తేజ, శ్రీను, వెంకటయ్య, విష్ణులు శనివారం కోరారు. గ్రామంలో నుంచి ఉపాధి కోసం, వివిధ పనుల కారణంగా హైదరాబాద్‌కు వెళ్లాలంటే గ్రామం నుంచి అచ్చంపేట లేక తెల్కపల్లి వెళ్లి దూరప్ర యాణం చేయాల్సి వస్తుందన్నారు. కావున ప్రయాణికుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని వెంటనే బస్సుసౌకర్యం కల్పించాలని కోరారు.

మహిళలు ఆర్థికంగా బలోపేతం చెందాలి

తాడూరు, డిసెంబర్ 28 : మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం అయ్యేం దుకు కోసం అవసరమైన అన్ని సౌకర్యాలను అందిపుచ్చుకోవాలని ఎంపీడీవో బ్రహ్మచారి అన్నారు. శనివారం మండలంలోని మేడి పూర్‌లో ఏపీఎం శేఖర్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను అందిపుచ్చుకుని సంఘంలోని ప్రతి సభ్యులు ఆర్థికంగా బలోపేతమయ్యే విధంగా తమ కార్యాచరణతో ముందుకెళ్లాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి

- డీఈవో రమేశ్‌కుమార్

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 28 : ప్రభుత్వ పాఠశాలల్లో కృత్యా ధార విధానం ద్వారా ఉపాధ్యాయులం తా తరగతి బోధన చేసి విద్యార్థుల సమగ్రా భివృద్ధికి కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి రమేశ్‌కుమార్ సూచించారు. శనివారం తెలకపల్లిలో జెడ్పీ ఉన్నత పాఠశా ల, రాకొండ కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని డీఈవో ఆక స్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పదోతరగతిగదిలో ఆంగ్లమాధ్యమంలో ఉపాధ్యాయురాలి బోధన ప్రక్రియను విద్యార్థులతో కలిసి కూర్చొని పాఠాలు విన్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను ఆయన పరిశీలించారు. ప్రతి ఉపా ధ్యాయుడు ఐదు అంశాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఉపాధ్యాయుల కృషివల్లే ప్రభుత్వ పాఠశాలల విద్య బలోపేతమవుతుందని, ఆత్మ సాక్షిగా, పట్టుదలతో పని చేస్తే పాఠశాల స్థాయి మరింత ఉన్నతంగా మారుతుందన్నారు. ఆయన వెంట కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పోడుభూములకు బ్యాంకురుణాలు ఇవ్వాలి

మాట్లాడుతున్న అధ్యక్షుడు ధర్మానాయక్

- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మానాయక్

అచ్చంపేట, డిసెంబర్ 28 : రాష్ట్రంలో పోడు భూములు సాగుచేసుకొని జీవనం సాగిస్తున్న గిరిజన రైతులకు బ్యాంకులు వ్యవ సాయ రుణాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మానాయక్ అన్నారు. శనివారం అచ్చంపేటలోని సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోడుభూ ములు సాగు చేసుకుంటున్న రైతులకు గత ప్రభుత్వాలు హక్కుపత్రాలు ఇచ్చారన్నారు. రైతులకు ఖమ్మం, అదిలాబాద్, వరంగల్ జిల్లాలో రుణాలు ఇచ్చారని, కాని ఈ ప్రాంతంలో బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఇతరజిల్లాలో రుణాలు ఇచ్చినప్పుడు ఈ ప్రాంతంలో బ్యాంకులు రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పోడుపట్టాలు పొందిన రైతులు రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగి అలసిపో తున్నారన్నారు. జిల్లాలో 12వేల ఎకరాల వరకు ఆదివాసీలు, గిరిజనులు సాగు చేస్తున్నారని, గత ప్రభుత్వం అట వీహక్కు చట్టం ప్రకారం 2వేల మందికి మాత్రమే పట్టాలు ఇచ్చారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిందని ఇకనైనా మిగిలిన పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ హక్కులు కాలరాయకుండా జీవో నెంబర్ 3ను పునరుద్ధరించి గిరిజనులకు న్యాయం చేసే విధంగా సుప్రీం కోర్టులో పిటీషన్ వేసి న్యాయం చేయాలని కోరారు. పోడుభూ ముల హక్కు పత్రాలు పొందిన ప్రతి రైతుకు బ్యాంకు రుణం ఇప్పించే విధంగా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ, కలెక్టర్‌లు స్పందించి రుణాలు ఇప్పించాలని కోరారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి శంకర్‌నాయక్, వాల్యానాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు ప్రావీణ్యాన్ని చాటాలి

- మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మున్సిపల్ చైర్మన్

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 28 : విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడల్లో సైతం తమ ప్రావీణ్యాన్ని చాటాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, ఉమ్మడి పాల మూరు జిల్లా ఖోఖో అసో సియేషన్ ప్రధాన కార్యదర్శి విలియమ్స్ అన్నారు. శనివారం కల్వకుర్తిలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఖోఖో అసో సియేషన్ ఆధ్వర్యంలో మహిళా, పురు షుల క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. శారీరక మాన సిక ఉల్లాసంతో పాటుగా క్రీడలతో స్నేహబం ధాలు బలపడతాయన్నారు. క్రీడల్లో సత్తాను చాటి జాతీయ స్థాయిలో ఉన్నతంగా ఎదిగిన వారు చాలా మంది క్రీడాకారులున్నారని వారిని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించాలన్నారు. కల్వకుర్తి అంటేనే క్రీడాకారులకు నిలయమని క్రీడల్లో ప్రతి భ చాటాలన్నారు. ఈ పోటీలకు ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి పెద్దఎత్తున క్రీడాకారులు హాజరుకాగా వారిలో ప్రతిభ కనబర్చిన వారిని జట్టులకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అతి థులను శాలువాలతో కార్యక్రమంలో నిర్వాహకులు రాజు, పీడీ పురన్ చంద్, పీడీలు ప్రకాశ్, మోహ న్, రూప, శ్రీశైలం పర్వతాలు నాయకులు కృష్ణగౌడ్, బాల్‌రాజ్, శ్రీను, కిరణ్ పాల్గొన్నారు.

104 ఉద్యోగుల బకాయి వేతనాలు చెల్లించాలి


డీఎంహెచ్‌వో వినతి అందజేస్తున్న 104 ఉద్యోగులు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 28 : రాష్ట్రవ్యాప్తంగా 104లో పనిచేస్తున్న ఉద్యో గుల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, దీంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బం దులకు గురవుతున్నామని వెంటనే అందించాలని కోరుతూ శనివారం డీఎంహెచ్‌వో స్వరాజ్యల క్ష్మికి ఉద్యో గులు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సాయిరాం మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 104 ఉద్యోగులు వేతనాలు అందక ఇబ్బందులకు గుర వుతున్నారని, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని, ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వంతో అనేక సందర్భాల్లో వినతిపత్రాలు ఇచ్చామన్నారు. డిసెంబర్4న జీవో 706ను విడుదల చేస్తూ రూ.12కోట్ల56 లక్షల విడుదల చేసింది కానీ నేటీవరకు 104 ఉ ద్యోగులకు వేతనాలు చెల్లించలేదని, దీనివల్ల ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజెప్పి వెంటనే పెండింగ్ వేతనాలు అందించేం దుకు చర్యలు తీసు కోవాలని కోరారు. కార్యక్రమంలో యాదగిరి, చెన్నయ్య, రామకృష్ణ, శ్రీను, సురేశ్, అలేఖ్య, నాగయ్య, రవి, బాలరాజు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మర్రి జనార్దన్‌రెడ్డిని పరామర్శిస్తున్న మాజీఎమ్మెల్యే దివాకర్‌రావు

మర్రిని పరామర్శించిన మాజీఎమ్మెల్యే

తిమ్మా జిపేట, డిసెంబర్ 28 : తండ్రిని కోల్పోయిన మాజీఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని పలు వురు పరామర్శించి సంతాపం తెలిపారు. మండలంలోని నేరళ్లపల్లిలోని ఆయన నివాసానికి శనివారం మంచిర్యాల మాజీఎమ్మెల్యే దివాకర్‌రావు పరామర్శించి జంగిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి బీజేపీ నేత ప్రభాకర్‌రెడ్డి మర్రిని పరామార్శించి జంగిరెడ్డి చిత్రప టానికి నివా ళులర్పించారు. వారి వెంట సురేందర్ రెడ్డి బీఆర్ఎస్‌నాయకులు ఉన్నారు.

కార్మికులకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలి

నాగర్‌కర్నూల్ రూరల్, డిసెంబర్ 28 : జిల్లాలోని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని కార్మికసంఘం డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సీతారామారావుకు మెమోరాండం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవ సాయ కార్మికులకు ప్రతిఏడాదికి రూ.12వేలు ఇవ్వ డానికి గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి నర సింహ, జిల్లా నాయకులు నంది వేట భాస్కర్, నాగరాజు పాల్గొన్నారు.

కళాశాలను తనిఖీ చేసిన డీడీ

కల్వకుర్తి, డిసెంబర్ 28 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం ఇంటర్ విద్య డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ రాంరెడ్డి, అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. కళాశాలకు సంబం ధించి విద్యా ప్రణా ళిక, రిజిస్టర్‌లను పరిశీలించారు. వార్షిక పరీక్షలకు సంబంధించి ప్రిపరేషన్ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఇంటర్‌బోర్డు కమిషనర్ ఆదిత్యకృష్ణ ఆదేశాల మేరకు కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే కాకుండా ఫలి తాల శాతాన్ని పెంచాలని లక్ష్మారెడ్డి సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు వేణు, సదానందం, మహబూ బ్అలీ, మల్లేశ్, భీమేశ్, రాజేశ్, బాలరాజు, శ్రీనివాస్, మల్లికార్జున్, పరుశరాం, జుబేర్, గిరిబాబు, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మహాసభకు తరలిన ఉపాధ్యాయులు

చారకొండ, డిసెంబర్ 28 : నల్లగొండ పట్టణంలో శనివారం నుంచి ప్రారంభమైన యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలకు ఆ సంఘం మండల అధ్యక్షుడు మహిపాల్‌నాయక్ ఆధ్వర్యంలో సంఘం ప్రతిని ధులు, ఉపాధ్యాయులు తరలివెళ్లారు. వెళ్లినవారిలో మండల ప్రధాన కార్యదర్శి రాంభిక్షమయ్య, గౌరవ అధ్య క్షుడు అంజయ్య, కృష్ణయ్య, రామకృష్ణ ఉన్నారు.

వంగూరులో..

వంగూరు, డిసెంబర్ 28 : నల్ల గొండలో మూడురో జుల పాటు నిర్వ హిస్తున్న యూటీఎఫ్ మహాస భకు రాష్ట్రనేత చిన్నయ్య ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు తరలివెళ్లారు. వెళ్లినవారిలో లింగమయ్య, జంగయ్య, నర్సింహ, పరుశరా ములు తదితరులున్నారు.

బాధితుడికి ఆర్థికసాయం అందజేత

వెల్దండ, డిసెంబర్ 28 : మండలంలోని కుప్పగండ్లకు చెందిన గోరటి శ్రీశైలం కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. దీంతో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన యువనాయకుడు రమేశ్ శనివారం చికిత్స పొందుతున్న శ్రీశైలం పరామర్శించి దవాఖాన ఖర్చుల కోసం తన వంతు సాయంగా రూ.10వేలు అందజేశారు. ఆయనవెంట కృష్ణయ్య, బాబా, కృష్ణ, మహేశ్ ఉన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయండి

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 28 : దివ్యాం గులకు రూ.10వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 10వ తేదీన దివ్యాం గుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యకార్యకర్తల జిల్లా అధ్య క్షుడు కుర్మయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఎన్‌పీఆర్‌డీ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన భారీ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో దివ్యాంగుల సంక్షేమశాఖ పూర్తిగా నిర్వీర్యం అయిపో యిందన్నారు. సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలీశ్వర్, ఆంజనేయులు, ఎల్లయ్య, లలిత్ కుమార్, నాగరాజు, బంగారయ్య, రాష్ట్ర కమిటీ మెంబర్ జిల్లా గౌరవ సల హాదారు గౌతమ్ ఉన్నారు.

కరాటే విజేతను అభినందించిన ఎమ్మెల్యే

మాస్టర్ అర్జున్‌మురళిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

వెల్దండ, డిసెంబర్ 28 : మండలంలోని నగారాగడ్డతండాకు చెందిన అర్జున్ మురళి 68వ ఆలిండియా స్కూల్‌గేమ్స్ 2024-25 టోర్నీలో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయిలో రజతపతకం, రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సొంతం చేసుకున్నారు. దీంతో శనివారం ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబా ద్‌లోని తన స్వగృహంలో అర్జున్‌ను శాలువా కప్పి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కేశవులు, మాస్టర్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

నర్సరీలను పరిశీలించిన అదనపు డీఆర్‌డీవో

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 28 : తెలకపల్లి మండలం పెద్దపల్లి నర్స రీని శనివారం జిల్లా అదనపు డీఆర్‌డీవో రాజేశ్వరి సందర్శించారు. మొక్కల జరిమినేషన్ గురించి తెలుసుకున్నారు. రైతుల వ్యక్తిగత పనులు, పొలాల్లో నాటిన పండ్ల తోటలను పరిశీలించారు. ప్రతిగ్రామంలో షెల్ఫ్ ఆఫ్ పనులు ఎస్టిమేషన్స్ వేసుకొని 200 శాతం ఉండాలని సూచించారు. ఆమెవెంట ఎంపీడీవో శ్రీనివాసులు, క్లస్టర్ టీఏ రాజేశ్, ఏపీఎం మల్లేశ్, పీఎస్ శిరీషా, ఎఫ్ఏ శ్రీరామ్ రైతులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బిజినేపల్లి, డిసెంబర్ 28 : మండలంలోని వసంతా పూర్ గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెరకు చెందిన చెన్నయ్య(48) బైక్‌కు నాగర్‌కర్నూ ల్‌కు వెళ్తున్న క్రమంలో లింగసానిపల్లి నుంచి వసం తాపూర్ వెళుతున్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌క ర్నూల్ జనరల్ దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

డీసీఎం ఢీకొని..

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 28 : మండలంలోని మార్చాల సమీపంలో గ్రామానికి చెందిన కడారి వెంకటయ్య (40) డీసీఎం వ్యాన్ ఢీకొని మృతి చెందిన ఘటనా శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకున్నది. కల్వకుర్తి పట్టణ ఎస్సై-2 రాంచందర్‌జి తెలిపిన వివరాల ప్రకారం ... వెంకటయ్య కల్వకుర్తికి వచ్చి నడిచి వెళ్తుండగా డీసీఎం ప్రమాదవశాత్తు ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడని వెంకటయ్య కుమారుడి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.